అర్హులకు పట్టా అందించడమే లక్ష్యం

- కోర్టు వివాదంలో ఉన్న స్థలాలను ప్రభుత్వం ద్వారా పరిష్కరించాం
- 10 రోజుల్లో 560 మందికి స్థలాలిచ్చి, పక్కా ఇళ్లు నిర్మిస్తాం
- లబ్ధిదారులతో కలిసి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి భారీ ర్యాలీ


పట్టణంలో లబ్ధిదారులతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి


దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద ఇళ్ల పట్టాలు చూపుతున్న లబ్ధిదారులతో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ: ఉరవకొండ పట్టణానికి చెందిన పేదల 15 ఏళ్ల నిరీక్షణ ఫలించింది. మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి చొరవ ఫలితంగా కోర్టు వివాదంలో ఉన్న 575, 589, 629 సర్వే నంబర్లలోని అడ్డంకులు తొలగి భూమి ఎట్టకేలకు పేదలకు అందించాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేయడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. శనివారం 560 మంది లబ్ధిదారులతో తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో సమావేశం ఏర్పాటు చేశారు. పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు బసవరాజు, ఉపసర్పంచ్ వన్నప్ప, పార్టీ మండల సమన్వయకర్త ఓబన్న, ఈడిగ ప్రసాద్ తదితరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే మాట్లాడారు. గతంలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఉరవకొండ పట్టణంలోని పేదలకు దొంగ పట్టాలు అందించి మోసం చేశాడన్నారు. తాము అధికారంలోకి వచ్చాక సమస్యను పరిష్కరించి 2,500 మందికి ఇంటి పట్టాలతో పాటు జగనన్న కాలనీల్లో పక్కా ఇల్లు కూడా మంజూరు చేశామన్నారు. అయితే కొందరి కుట్రలు వల్ల కోర్టులో నలుగుతున్న 560 మంది ఇంటిపట్టాల సమస్యను పరిష్కరించామన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఇంటి పట్టాల సమస్యపై పెద్ద ఎత్తున పోరాటాలు చేశామని గుర్తు చేశారు. నాలుగేళ్ల నిరీక్షణ తరువాత కోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. మరో 10 రోజుల్లో 560 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. లబ్ధిదారులు వెంటనే ఇల్లు నిర్మించుకోవాలన్నారు. అనంతరం లబ్ధిదారులతో కలసి తహసీల్దార్ కార్యాలయం నుంచి మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం లబ్ధిదారులు పట్టాలను చూపుతూ వైఎస్సార్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఇస్కాన్ సేవాభావం అభినందనీయం


ఇస్కాన్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న మంత్రి ఉషశ్రీచరణ్

అనంతపురం కల్చరల్: ఇస్కాన్ మందిరాల సేవలు అభినందనీయమని మంత్రి ఉషశ్రీ చరణ్ అన్నారు. శనివారం ఆమె నగరంలోని ఇస్కాన్ గోశాలను సందర్శించి, అక్కడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గోవులకు గ్రాసం అందించి, పూజలు నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో సుభిక్ష పాలనసాగుతోందన్నారు. అనంతరం గోశాలలోని వేంకటేశ్వరాలయంలో మంత్రితో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కల్యాణదుర్గం మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, క్రిస్టియన్ మైనార్టీ నాయకుడు జోసఫ్ కిషోర్, కోఆప్షన్ సభ్యుడు అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితో జగనన్నను మళ్లీ సీఎం చేద్దాం


కణేకల్లులో మాట్లాడుతున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

కణేకల్లు: మనస్పర్థలు, విబేధాలు పక్కనపెట్టి సమష్టిగా కృషి చేసి రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించి జగనన్నను మళ్లీ సీఎం చేద్దామని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. కణేకల్లులోని బిస్మిల్లా ఫంక్షన్ హాలులో శనివారం వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. విప్ మాట్లాడుతూ 2014లో చంద్రబాబు 610పైగా హామీలిచ్చి ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 99 శాతం హామీలను నెరవేర్చి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారన్నారు. చంద్రబాబు అవినీతి అక్రమాలు, ఆ తర్వాత వారు చేస్తున్న నాటకాలపై 'ఆపు బాబూ నాటకం... జగనన్నే మా నమ్మకం' కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. అనంతరం ఉండగా కణేకల్లు ప్రభుత్వాసుపత్రి వద్ద నీటి ట్యాంకును విప్ కాపు ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టి.కేశవరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, మాజీ అధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ యంద్రకాయల వన్నూరప్ప, డాక్టర్ సోమన్న, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ మాబుపీరా, ఎంపీటీసీ వన్నూరుసా, కో ఆప్షన్ సభ్యుడు సర్మాస్, నాయకులు కెనిగుంట రామిరెడ్డి, పెనకలపాడు రామాంజినేయులు, అనిల్‌కుమార్, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్కాచెల్లెమ్మల జీవన ప్రమాణాలు పెంచడమే సీఎం జగన్ లక్ష్యం

రాయదుర్గంటౌన్: మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం రాయదుర్గం పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం ఆటోస్టాండ్ వద్ద పొదుపు సంఘాల మహిళలు ఉత్పత్తి చేసిన వస్తువులతో ఏర్పాటు చేసిన మెప్మా అర్బన్ మార్కెట్ స్టాళ్లను ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్‌పర్సన్ కాపు భారతి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్పతో కలిసి ప్రభుత్వ విప్ ప్రారంభించారు. స్టాల్‌లో ఏర్పాటు చేసిన ఉత్పత్తులను పరిశీలించి కొన్నింటిని కొనుగోలు చేసి పొదుపు మహిళలను అభినందించారు. విప్ మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో చంద్రబాబు స్వయం సహాయక సంఘాల రుణాలను మాఫీ చేస్తానని అధికారంలోకి వచ్చారని, ఆ తరువాత మోసం చేసిన రోజులను మహిళలు ఎవరూ మర్చిపోలేదన్నారు. పాదయాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే అసలు, వడ్డీ సహా సీఎం జగనన్న రుణాలను మాఫీ చేశారన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, కౌన్సిలర్లు తాళ సాబిరాబీ, పొరాళ్ల గోవిందరాజులు, శ్రీనివాసరెడ్డి, వార్డు ఇన్‌చార్జ్ బషీర్ అహ్మద్, మెప్మా టీఎంసీ నారాయణరెడ్డి, సీఓలు సంధ్య, కిరణ్మయి, లక్ష్మీ, ఆర్‌పీలు పాల్గొన్నారు.

పేదలకు వరం 'జగనన్న ఆరోగ్య సురక్ష'


రాయదుర్గం: ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ కాపు

రాయదుర్గం రూరల్/గుమ్మఘట్ట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష పథకం ద్వారా పేదల ఇంటి ముంగిటకే వైద్య సేవలు అందిస్తున్నారని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని డి.కొండాపురంలో సర్పంచ్ గొల్ల సుధాకర్ అధ్యక్షతన జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో విప్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నేతృత్వంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతోందన్నారు. అయితే తెలుగు దొంగల పార్టీ నాయకులు మాత్రం ప్రజలకు మంచి జరుగుతుంటే ఓర్వలేక పిచ్చికూతలు కూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి దోపిడీ దారుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. మంచి పాలన అందిస్తున్న వారికి మీరు పూర్తి మద్దతు ప్రకటిస్తే , భవిష్యత్తులో మీకు ఇంకా మంచి జరుగుతుందన్నారు. అనంతరం జెడ్పీటీసీ మల్లికార్జునతో కలసి పేషెంట్లకు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేశారు. ఎంపీటీసీ శివప్ప, సచివాలయాల మండల కన్వీనర్ మురహరి, వాటర్ షెడ్ చైర్మన్ ఆంజనేయులు, రామన్న, ఆవులదట్ల చిక్కణ్ణ, ఎంపీడీఓ కొండయ్య, ఈఓపీఆర్డీ రంగనాయకులు, వైద్యులు రాజేంద్ర ప్రసాద్, మాధవ్ మోహన్ కుమార్ , పంచాయితీ కార్యదర్శి భీమేష్, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశా, అంగన్ వాడీ వర్కర్లు, వలంటీర్లు పాల్గొన్నారు. అలాగే గుమ్మఘట్ట మండలంలోని గలగల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు వైద్యం భారం కాకూడదని తలచిన సీఎం జగన్ ఇంటి వద్దకే నాణ్యమైన వైద్య సేవలు అందేలా పకడ్బందీగా చర్యలు చేపట్టారని తెలిపారు. చంద్రబాబును నమ్మితే నట్టేటా ముంచడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నరసింహమూర్తి, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీపీ భవాని, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, సర్పంచులు ఉమేష్, రమేష్, ఎంపీటీసీ గోవింద, జెడ్పీ మాజీ సభ్యుడు వన్నప్ప, సురేష్, బాషా తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండలంలోని కన్నేపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ గంగమ్మ, ఎంపీడీఓ దాసా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

శెట్టూరు: మండలంలోని పెరుగుపాళ్యం పంచాయితీలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. జేసీఎస్ కన్వీనర్ తిమ్మరాజు, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రఘురామరావు, వైద్యులు పాల్గొన్నారు.

విడపనకల్లు: మండలంలోని హావళిగి సచివాలయ 2 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ కరణం పుష్పావతి, జేసీఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి, సర్పంచు గీతమ్మ, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీటీసీలు రాజమ్మ కళావతి తదితరులు పాల్గొన్నారు.

జీబీసీకి నీరు మళ్లించి పంటలు కాపాడండి


హంద్రీనీవా ఉన్నతాధికారులతో చర్చిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ: నియోజకవర్గంలో హంద్రీనీవా కెనాల్ వెంబడి సాగైన పంటలకు నీరందించి కాపాడాలని అధికారులను నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి కోరారు. అనంతపురంలోని హంద్రీనీవా కార్యాలయంలో ఆ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీరు దేశాయినాయక్, ఈఈ రామకృష్ణయాదవ్, గణేనాయక్‌తో శనివారం మాజీ ఎమ్మెల్యే సమావేశమయ్యారు. నియోజకవర్గంలో సాగు, తాగునీరు అంశాలపై మాజీ ఎమ్మెల్యే వారితో చర్చించారు. ముఖ్యంగా హంద్రీనీవా కింద నియోజకవర్గంలో వేల ఎకరాల పంటలు సాగులో ఉన్నాయని, వాటిని కాపాడేందుకు నీటిని ఎక్కువ రోజులు సరఫరా చేయాలన్నారు. వచ్చే వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ఒక టీఎంసీ నీటిని జీడిపల్లి నుంచి పీఏబీఆర్‌కు మళ్లించాలని కోరారు. అధికారులు మాట్లాడుతూ హంద్రీనీవా కింద ఆన్‌అండ్‌ఆఫ్ పద్ధతిలో నీరు విడదల చేసి పంటలను కాపాడుతామన్నారు. జీబీసీకు నీరు అందించే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళుతామన్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు కమపాడు వెంకట్‌రెడ్డి, విడపనకల్లు బసన్న, డోనేకల్లు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

అమరవీరుల త్యాగాలు భావితరాలకు స్ఫూర్తి

రాయదుర్గంటౌన్: పోలీసు అమరవీరుల త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం పోలీస్‌స్టేషన్ వద్ద నుంచి ఎస్‌ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు, సచివాలయ మహిళా పోలీసులు, విద్యార్థులు కలసి వినాయక సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, కౌన్సిలర్లు పొరాళ్ల గోవిందరాజులు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

సమావేశం విజయవంతం చేయండి

రాయదుర్గం రూరల్: మండలంలోని 74 ఉడేగోళం మద్దానేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించే మండలస్థాయి సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ హొన్నే మల్లికార్జున కోరారు. ఈ మేరకు ఆయన శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగే సమావేశానికి ప్రజా ప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, పార్టీ నాయకులు హాజరు కావాలన్నారు.

తక్షణసాయం అందజేత

బొమ్మనహాళ్: మండలంలోని కొలగానహళ్లికి చెందిన హరిజన ప్రభాకర్ (36) కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ శృతి, వైఎస్సార్‌సీపీ నాయకులు అనంతరాజు, రాజప్ప, వెల్ఫేర్ అసిస్టెంట్ రాము తదితరులు బాధిత కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు. అనంతరం వైఎస్సార్ భీమా పథకం కింద రూ. 10 వేల తక్షణసాయం బాధిత కుటుంబానికి అందజేశారు.

పొలంలో స్ప్రింక్లర్ల ధ్వంసం

కూడేరు: మండలంలోని జల్లిపల్లిలో రైతు దానే ఎర్రిస్వామి పొలంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు స్ప్రింక్లర్ పైపులను ధ్వంసం చేశారు. శనివారం బాధిత రైతు మాట్లాడుతూ 60 స్ప్రింక్లర్లను ధ్వంసం చేయడంతో సుమారు రూ.50 వేలు నష్టం వాటిల్లిందన్నాడు.

వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతి

బొమ్మనహాళ్: మండలంలోని ఉంతకల్లు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు అమ్మిరెడ్డి అంజినప్ప (99) శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, మండల మాజీ కన్వీనర్ ఈశ్వరరెడ్డి, నాయకులు రామాంజనేయరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ముల్లంగి నారాయణస్వామి, జి.ఎం నాయుడు, పెద్దిరెడ్డి తదితరులు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

తాగునీటి సమస్య రానీయొద్దు

ఉరవకొండ: రానున్న వేసవిలో తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఉరవకొండ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆ శాఖ ఎస్‌ఈ హసాన్‌బాషా ఆదేశించారు. శనివారం మండలంలోని నింబగల్లు ఎస్ఎస్ ట్యాంకులను ఎస్‌ఈ తోపాటు ఈఈ జవహర్‌కుమార్, డీఈఈ అంజుమన్‌సఫ్రీన్‌తో కలసి ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈలు ఫామీదా, ధనంజయ, కాంట్రాక్టర్ మహానందరెడ్డి పాల్గొన్నారు.

సెబ్ ఇన్‌చార్జ్ సీఐగా సోమశేఖర్



కళ్యాణదుర్గం రూరల్: సెబ్ ఇన్‌చార్జ్ సీఐగా సోమశేఖర్ శనివారం బాధ్యతలు తీసుకున్నారు. ఓబుగానిపల్లి చెక్ పోస్టులో పనిచేస్తున్న ఆయన కళ్యాణదుర్గంలో అదనపు బాధ్యతలు స్వీకరించారు. సీఐ మాట్లాడుతూ కళ్యాణదుర్గం సెబ్ స్టేషన్ పరిధిలో మద్యం, ఇసుక అక్రమ రవాణా అరికడతామన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

గుంతకల్లు – చిక్‌జాజూర్ రైలు సేవలు పునఃప్రారంభం

రాయదుర్గంటౌన్: గుంతకల్లు నుంచి చిక్‌జాజూర్‌కు (రాయదుర్గం మీదుగా) నడిచే స్పెషల్ ప్యాసింజర్ రైలు(07585/07586) సేవలు శనివారం నుంచి పునఃప్రారంభమయ్యాయి. రాయదుర్గం–సోమలాపురం రైల్వేస్టేషన్ల మధ్య ఇంజినీరింగ్ సంబంధిత మరమ్మతుల కారణంగా ఈ రైలు రాకపోకల సేవలను ఈ నెల 3 నుంచి 20వ తేదీ వరకూ రద్దు చేసిన విషయం తెలిసిందే.

దుర్గామాతా పాహిమాం..

సాక్షి నెట్‌వర్క్: అమ్మవారి ఆలయాల్లో నవరాత్రులతో ఉత్సవ కళ సంతరించుకుంది. రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో ఏడో రోజు శనివారం దసరా వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవారి ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు.


రాయదుర్గం: మహాలక్ష్మీదేవి అలంకరణలో వాసవీమాత


ఉరవకొండ: లలితా త్రిపుర సుందరిగా జగదీశ్వరీ అమ్మవారు


కళ్యాణదుర్గం: దుర్గాదేవి అలంకరణలో కన్యకా పరమేశ్వరి